# కృష్ణ సినీ జీవిత చరిత్ర



పద్మభూషణ్ ★ సూపర్‌స్టార్ ★ నటశేఖర ★ 'కళాప్రపూర్ణ' డాక్టర్





# సూపర్‌స్టార్
# కృష్ణ సినీ జీవిత చరిత్ర



ప్రచురణ

**తొడుపునూరి ఫ్రెండ్స్ అసోసియేషన్**

(రి.నెం.1076/2008)

45-416/14. దుర్గానగర్, మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్-40,

ఫోన్ : 98490 52958, 93924 45148. 99085 87451

ఆవిష్కరణ :

**సూపర్‌స్టార్ కృష్ణగారికి**

**'పద్మభూషణ్' పురస్కారం వచ్చిన సందర్భంగా....**

ప్రచురణ :

**31 మే 2009 జన్మదినం పురస్కరించుకొని....**

**సర్వహక్కులు : ప్రచురణకర్తలవి**

వెల :

**రూ. 65/-**

పుస్తకం లభించే చోట్లు :

**తొడుపునూరి ఫ్రెండ్స్ అసోసియేషన్ మరియు**

**విశాలాంధ్ర (అన్ని పట్టణ శాఖల్లో)**

పుస్తక రూపకల్పన :

**తొడుపునూరి ఫ్రెండ్స్ అసోసియేషన్**

45-416/14. దుర్గానగర్,

మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్-40,

ఫోన్ : 98490 52958,

93924 45148. 99085 87451

ముద్రణ :

**కళాంజలి గ్రాఫిక్స్**

**బర్కత్‌పూర, హైదరాబాద్.**

**కృతజ్ఞతలు :**

**జె.బి.వి.శర్మ(పి.ఆర్.ఓ), టి.దుర్గారావు(ఈనాడు),**
**దిడ్డిరాంబాబు (రాష్ట్ర అధ్యక్షులు, సూపర్‌స్టార్ట్ కృష్ణ-**
**మహేష్ సేన & పి.సి.సి.కార్యదర్శి)**
**ప్రభు(సినీయర్ జర్నలిస్టు, నంది అవార్డు గ్రహీత,**
**సెన్సారుబోర్డు సభ్యుడు)**
**ఓంప్రకాష్ నారాయణ్, ఎమ్బీయస్.ప్రసాద్, పురాణం**
**సాయిగణేష్, త్రిపురనేని మహారథి**
**సంజయ్‌కిశోర్ (సంగం అకాడమీ),**
**తాళ్ళ శ్రీకాంత్ (క్రియేటివ్ లింక్స్),**



**66వ జన్మదినం**
**జరుపుకుంటున్న**
**సూపర్‌స్టార్‌కృష్ణ గారికి**
**హృదయపూర్వక**
**జన్మదిన శుభాకాంక్షలు**

**హాస్యనిధి.కామ్**
**WWW.HAASYANIDHI.COM**

**ఎన్నోరకాల మానసిక రుగత్మలకు ఏకైక**
**పరిష్కారం హాస్యాన్ని అస్వాదించడమే.**
**అలాంటి హాస్యాన్ని అందించే**
**మా haasyanidhi.com ని**
**దర్శించండి.**
**మీ సలహాలను, నవ్వులను, మీ**
**జీవితంలో జరిగిన హాస్యసంఘటనలు**
**మాతో పంచుకోండి.**

| నవ్వించడం | నవ్వడం | నవ్వకపోవడం |
|---|---|---|
| ఒక యోగం | ఒక భోగం | ఒక రోగం |

# అంకితం



p
'పద్మ భూషణ్' డా ॥ కృష్ణ



'పద్మభూషణ్' డా ॥ కె.ఐ.వరప్రసాద్‌రెడ్డి u

తన నటన ద్వారా చిత్రసీమలో ఒరవళ్ళు సృష్టించి
పద్మభూషణాన్ని అలంకరించారు ఆయన
తన ఔషధాల ద్వారా ఆరోగ్యరంగంలో ఒరవళ్ళు సృష్టించి
పద్మభూషణాన్ని అలంకరించారు ఈయన
అందుకే ఆయనది ఈయనకి అంకితం ఇస్తున్నాం.

**- తొడుపునూరి ఫ్రెండ్స్**

సాహసాలకు పెట్టింది పేరు. తను అనుకున్నది సాధించేవరకు వదిలిపెట్టని ధీరుడు. ఆయనకు నటశేఖరుడు, ఆంధ్ర జేమ్స్‌బాండ్, సూపర్‌స్టార్, డాక్టరేట్ వచ్చినా ఆయన హీరో కృష్ణగానే ప్రసిద్ధుడు. సినిమా ప్రపంచంలో ఎవరినైనా ఫలానా అని ఇంటిపేరుతోగాని, అసలు పేరుతోగాని పిలుస్తారు. ఆయనకు మాత్రం హీరో  అనేది ఇంటిపేరయ్యింది. ఆయనే ఘట్టమనేని శివరామకృష్ణ. ఆయన జీవితచరిత్రకు ఇదో అక్షరరూపం. ప్రతీ మనిషి జీవితంలోను మిట్టపల్లాలుంటాయి; సుఖదుఃఖాలున్నాయి. ఆయన జీవితంలోను వున్నాయి. అవి సాహసంగా ఎదుర్కొని దానినే తనకు మారుపేరుగా మార్చుకున్నారు. కృష్ణకు మారుపేరు సాహసం అని అనిపించుకుని శిఖరాలని అధిరోహించారు. సూపర్‌స్టార్‌గా, నిర్మాతగా, దర్శకుడుగా, ఎడిటర్‌గా, స్టూడియో అధినేతగా, రాజకీయవేత్తగా జీవితంలో ఎన్నో పాత్రలను పోషించడమేకాకుండా, సినిమాస్కోప్ లాంటి ఎన్నో కొత్త సాంకేతికలను తెలుగు సినిమాకు పరిచయం చేశారు.ఎన్నో భాషల్లో సినిమాలు నిర్మించారు, తెలుగు, హిందీ భాషల్లో దర్శకత్వం వహించారు. 360 సినిమాలలో నటించారు(హీరోగా 340సినిమాలు). ఒక నటుడిగా తన పని తాను చేసుకుని వెళ్ళిపోకుండా సినిమా మొదలు నుండి తుది వరకు నిర్మాతకు అండగావుండే ధర్మశీలి. అటువంటి మహామనిషి జీవితచరిత్ర ఇది. ఆయన మాటల్లోనే విందాం....



ఎవరి కథయినా బాల్యంతోనే ప్రారంభమవుతుంది కాబట్టి నా కథకూడ అక్కడనుంచే ప్రారంభిద్దాం.....

మా స్వగ్రామం గుంటూరు జిల్లా తెనాలి తాలుకా బుర్రిపాలెం. ఘట్టమనేని రాఘవయ్యచౌదరి, నాగరత్నమ్మగార్లకు 1943 మే31వ తేదీన మధ్యాహ్నం 12.05ని॥లకు తెనాలిలోని డాక్టర్ సుందరరామయ్య హాస్పిటల్‌లో జన్మించాను. రాఘవయ్యచౌదరి ఐదుగురు సంతానంలో నేను పెద్దవాణ్ణి. ప్రముఖ నిర్మాతలైన హనుమంతరావు, ఆదిశేషగిరిరావు నా సోదరులు. తెనాలికి బుర్రిపాలెంకు నాలుగు కిలోమీటర్లే దూరం కాబట్టి నా బాల్యమంతా ఎక్కువగా తెనాలిలో గడిచింది. బాగా ఉన్న కుటుంబం కాకపోయినా ఎలాంటి కొరతలులేని మధ్యతరగతి కుటుంబం. మా నాన్నగారు వ్యవసాయంతో పాటు కలప వ్యాపారం చేసేవారు. పదోతరగతి వరకు తెనాలిలోనే చదివాను. నన్ను ఇంజనీరింగ్ చదివించాలని మా అమ్మానాన్నల కోరిక. అందుకే ఇంటర్‌లో ఎం.పి.సి. తీసుకున్నాను. గుంటూరులో సీటు దొరక్కపోతే నర్సాపూర్ కాలేజీలో చేరాను. అక్కడ మూడునెలలు చదివాక టిసి తీసుకొని ఏలూరులోని సి.ఆర్.రెడ్డి. కాలేజీలో జాయినయ్యాను. అక్కడే డిగ్రీ (బి.ఎస్‌సి)కూడా పూర్తిచేశాను. అక్కడే నాకు మురళీమోహన్, క్రాంతికుమార్(దర్శకుడు)లాంటి స్నేహితులు రూమ్‌మేట్స్‌గా పరిచయమయ్యారు.

**వివాహం :**



నా 19వ యేట 1962 నవంబర్ 20న 'కంచర్ల పాలెం'కు చెందిన ఇందిరాదేవిని వివాహం చేసుకున్నాను. నాకు ఇద్దరు కొడుకులు రమేష్‌బాబు(నటుడు, నిర్మాత), మహేష్‌బాబు(నేటి సూపర్‌స్టార్, ప్రిన్స్ అని కూడా పిలుస్తారు) మరియు ముగ్గురు కూతుళ్ళు – పద్మావతి(ఈమె పేరునే నా స్టూడియోకు, నిర్మాణసంస్థకు పెట్టుకున్నాను), మంజుల(నటి, నిర్మాత), ప్రియదర్శిని. 'సాక్షి' సినిమా ద్వారా నాకు పరిచయమైన, నా సహనటి, దర్శకురాలైన విజయనిర్మలను 1969 మార్చి 24న తిరుపతిలో వివాహం చేసుకున్నాను.

**తొలి సినీ జ్ఞాపకాలు :**

నా మనసులో ముద్రపడిన తొలి సినిమా 'పాతాళభైరవి', ఆ సినిమాను తెనాలి 'రత్న'టాకీసులో చూసాను. అప్పటినుండి రామారావు గారంటే అభిమానం. అయితే అది మరీ ఊహ తెలియని వయసు కావటంతో ఆ అభిమానాన్ని మనసులోనే దాచుకునేవాణ్ణి. అప్పట్లో ఎన్.టి.ఆర్ ఫ్యాన్స్, ఏ.ఎన్.ఆర్ ఫ్యాన్స్ అనే రెండు అభిమాన సంఘాలు ఎక్కువగా ఉండేవి. వాటి జోలికి వెళ్ళేవాణ్ణి కాదు. సుమారుగా విడుదలైన అన్ని సినిమాలూ చూసేవాడిని. రామారావుగారి సినిమాలను మాత్రం అభిమాన దృష్టితో చూసేవాడిని. అయితే నా అభిమాన హీరో రామారావుగారైనప్పటికీ నేను చూసిన తొలి సినీ హీరో మాత్రం నాగేశ్వరరావుగారు. ఒకసారి తెనాలి బోస్‌రోడ్‌లో నడుచుకుంటూ వెళ్తుంటే ఒక బంగ్లాముందు జనం గుమిగూడి ఉన్నారు. ఏంటీ కోలాహలం అని అటువైపు చూసేసరికి బాల్కనీలో నిలబడి చెయ్యి ఊపుతూ కనిపించారు అక్కినేని నాగేశ్వరరావుగారు… ఆ వెనకే సావిత్రిగారు కనిపించారు. 'దేవదాసు' శతదినోత్సవం సందర్భంగా వాళ్ళు తెనాలి వచ్చారని తర్వాత తెలిసింది.

అప్పట్లో నాకు బాగా నచ్చిన సినిమా రామారావుగారి 'అగ్గిరాముడు'. ఎందుకంటే అందులో ప్రముఖ బుర్రకథా కళాకారుడు 'నాజర్' అల్లూరి సీతారామరాజు మీద బుర్రకథ చెప్తాడు. అది సినిమాలో 15 నిమిషాలు ఉంటుంది. అది చూస్తుంటే నా ఒళ్ళు ఉద్రేకంతో పులకించిపోయేది. ఆ తరువాత 'జయసింహ' సినిమా చూసి వస్తుంటే ఆ సినిమా పాటల పుస్తకం కొన్నాను. ఆ పాటల పుస్తకం బ్యాక్ కవర్ మీద మా రాబోయే చిత్రం 'అల్లూరి సీతారామరాజు' అనే ప్రకటన కనిపించింది. లైన్ డ్రాయింగ్‌లో రామారావుగారి స్కెచ్‌వేసి ఉంది. 'అగ్గిరాముడు' బుర్రకథతో పాటు ఈ ప్రకటన కూడా మనసులో బాగా నాటుకుపోయింది. రామారావుగారు ఎప్పుడు సీతారామరాజుగా కనిపిస్తారా? ఎప్పుడు చూస్తానా? అని ఉవ్విళ్లూరే వాడిని. ఆ తరువాత 'తోడికోడళ్ళు' శతదినోత్సవం సందర్భంగా తెనాలి సత్యనారాయణ టాకీస్‌కు ఆ సినిమా యూనిట్ వచ్చారు. జనం విపరీతంగా ఉన్నారు ఎలాగోలా రద్దీలోవెళ్ళి ఒక టికెట్‌ను సంపాదించి సినిమాకు వెళ్ళాను. ఇంటర్వెల్‌లో వచ్చారు ఆర్టిస్ట్‌లు, టెక్నీషియన్స్, నాగేశ్వరరావు. సావిత్రి, రేలంగి, దుక్కిపాటి మధుసూదనరావు గార్లతో పాటు దర్శకుడు ఆదుర్తి సుబ్బారావుగారు కూడా వచ్చారు. కానీ థియేటర్లో వందలాది మందిలో ఒకడిగా వున్న నేను ఆయన(ఆదుర్తి సుబ్బారావు) ద్వారా హీరోగా పరిచయమవుతానని అనుకోలేదు.

కాలేజీలో చదువుతోపాటు వాలీబాల్, బ్యాట్మింటన్ కాలక్షేపంగా నా వ్యాపకాలు. ఒకరోజు ఉదయం ఏడుగంటలకు

కాలేజ్ హాస్టల్ ముందున్న మెయిన్ రోడ్డుమీద జనం బారులు తీరి నిలబడ్డారు. ఆ సందడికి లేచి చూస్తే 'సినిమా వాళ్ళు.... సినిమా వాళ్లు...' అంటూ జనం ఎగబడడం కనిపించింది. 'ఇదిగో రామారావు ఈ కార్లో ఉన్నాడు... నాగేశ్వరరావు ఆ కార్లో ఉన్నాడు.... ఇదిగో సావిత్రి... అదిగో జమున' అంటూ బారులు తీరి వెళ్తున్న కార్లలోకి తొంగిచూస్తున్నారు జనం. కార్లు కనిపించాయి కానీ లోపల ఉన్నవాళ్ళెవరూ కనిపించలేదు నాకు. అసలు విషయం ఏంటంటే– ఎల్.వి.ప్రసాద్ గారి అబ్బాయి ఆనంద్‌కు, ఏలూరుకు చెందిన వంకినేని రాజగోపాల వెంకటరత్నం గారి అమ్మాయికి వివాహం జరుగుతుందట. ఆ పెళ్ళికి సినీ ప్రముఖులు చాలామంది వచ్చారు. ఆ వంకినేని రాజగోపాల వెంకటరత్నం గారు మా నాన్నగారికి బాగా పరిచయస్తులు.

అలాగే ఏలూరులో చదువుతున్నప్పటి మరో రెండు సినీ జ్ఞాపకాలు నాకు బాగా గుర్తున్నాయి. 'ఇల్లరికం' శతదినోత్సవం కోసం ఏలూరు వచ్చింది ఆ యూనిట్. యూనిట్ మొత్తం ఏలూరు 'మోతేవారికోట'లో దిగారని తెలిసి ఫ్రెండ్స్ అందరం చూడటానికి వెళ్ళాం. అక్కినేని నాగేశ్వరరావు, రేలంగి, గుమ్మడి, జమున, గిరిజ, ఆర్.నాగేశ్వరరావు, దర్శకులు తాతినేని ప్రకాశరావు, నిర్మాత పి.ఏ.పి.సుబ్బారావు గార్ల వంటి ప్రముఖులందరూ వచ్చారు. ఆర్ నాగేశ్వరరావు సిగరెట్ తాగుతూ రింగులు వదిలి అందరిని ఎంటర్‌టైన్ చేసేవారు. ఇది జరిగిన కొంత కాలానికి అక్కినేని నాగేశ్వరరావుగారు 60చిత్రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు ఘన సన్మానాలు జరిగాయి. అప్పుడు ఆయనను ఏలూరు కాలేజ్‌కి ఇన్‌వైట్ చేసారు. ఆ ఫంక్షన్‌లో నాగేశ్వరరావుగారికి జరిగిన ఆ ఘన సన్మానాన్ని, ఆ క్రేజ్‌ను, ఆ వైభవాన్ని చూసి నేను ఆశ్చర్యపోయాను. సినిమా ఏక్టర్ అయితే ఇంత గొప్ప క్రేజ్ ఉంటుందా? ఇంతగా జనం బ్రహ్మరథం పడతారా? అనిపించింది. అప్పుడు తొలిసారిగా నా జీవితంలో సినీ గ్లామర్ పట్ల గొప్ప ఆకర్షణ ఏర్పడింది. ఎప్పటికైనా నేను కూడా సినిమా హీరోను కావాలి... ఇలాంటి క్రేజ్ సంపాదించుకోవాలి అని మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాను. క్రమంగా ఆ నిర్ణయం బలమైన కోరికగా, ఆ కోరిక ఒక లక్ష్యంగా మారింది.



'తెలుగువీర లేవరా' చిత్రం ముహూర్తానికి విచ్చేసిన ఏ.ఎన్.ఆర్, ఎన్.టి.ఆర్ తో కృష్ణ

**నాటకరంగ ప్రవేశం :**

డిగ్రీ పూర్తయింది. ఫిజిక్స్ మెయిన్‌గా బి.ఎస్.సి పట్టా తీసుకున్నాను. నా మనసు సినిమారంగం వైపు లాగుతుండటంతో ఇంజనీరింగ్ సీట్ రాకపోవడం నన్నేమీ బాధపెట్టలేదు.... పైగా లోలోపల ఆనందపడ్డాను. ఇక వాట్ నెక్స్‌ట్ అని నాన్నగారు ఆలోచిస్తుంటే ఆయన నిర్ణయం తీసుకోకముందే నా మనసులో మాట ఆయనతో చెప్పాను. సాధారణంగా సినిమా ఫీల్డంటే వద్దని అంటారేమో అనుకున్నాను. కానీ ఎందుకో మా నాన్నగారు మాత్రం 'నీ ఇష్టం' అన్నారు. అనటమే కాకుండా అందుకు కావలసిన ప్రోత్సాహాన్ని అందించారు. మా నాన్నగారు తనకు సుపరిచితులైన వంకినేని రాజగోపాల వెంకటరత్నం గారిని కలిసి ఆయన అల్లుడైన ఆనంద్‌బాబుకు లెటర్ రాయించారు. అలాగే మా నాన్నగారికి సినీఫీల్డ్‌లో మరొక గొప్ప మిత్రుడున్నారు. వాళ్ళిద్దరూ తెనాలిలో కలిసి మెలసి తిరిగారు. ఆయనే సినీఫీల్డ్‌లో ప్రముఖుడిగా, ముఖ్యంగా వాహినీ స్టూడియోలో ముఖ్యుడిగా ఎదిగిన చక్రపాణి గారు. చక్రపాణి గారికి కూడా లెటర్ రాసారు మా నాన్నగారు. ఆ రెండు లెటర్స్ తీసుకుని మద్రాసు ప్రయాణమయ్యాను. బృందావన్ హోటల్ దిగాను. ముందుగా చక్రపాణిగారిని కలిసాను. ఆయన నన్నుచూసి "చాలా బాగున్నావయ్యా... కానీ నీ వయస్సు 19 ఏళ్ళు అంటున్నావు... ఇంత చిన్న వయస్సులో హీరో కావటం కష్టం. రామారావుగారిని తొలిసారి 'షావుకారు' సినిమాలో మేం బుక్ చేసినప్పుడు ఆయన వయస్సు 28 సంవత్సరాలు, చిన్న వయసే కాబట్టి కొంతకాలం తరువాత ట్రై చేద్దాం... ఎలాగూ వచ్చావు కాబట్టి ఒకసారి రామారావుగారిని కలిసి వద్దాం పద...." అంటూ నన్ను

వెంటబెట్టుకెళ్ళారు.

కోడంబాకంలోని 'పొన్నలూరి బ్రదర్స్' స్టూడియోలో షూటింగ్ జరుగుతుంది. రామారావుగారు ఏదో జానపద గెటప్‌లో ఉన్నారు. నాకు సరిగ్గా గుర్తులేదు గానీ బహుశా అది 'భట్టి విక్రమార్క' షూటింగ్ అనుకుంటా... అదే ఫస్ట్‌టైమ్ రామారావుగారిని చూడటం. నా అభిమాన హీరోను తొలిసారిగా చూడబోవటం నాకు చాలా థ్రిల్‌గా అనిపించింది. చాలా ఎగ్జైటింగ్‌గా ఫీలయ్యాను. చక్రపాణిగారు ముందు నా గురించి చెప్పి తరువాత పరిచయం చేసారు. నమస్కారం పెట్టాను. "ఊఁ బాగున్నారు బ్రదర్...మీరు చాలా యంగ్‌గా వున్నారు. ఇప్పుడు మీ వయస్సుకు తగ్గ పాత్రలు ఏమీలేవు. త్వరలో 'సీతారామ కళ్యాణం' స్టార్ట్ చేస్తున్నాం... కానీ అందులో రామలక్ష్మణులలో ఒకరిగా ఇద్దాం అంటే ఆల్‌రెడీ హరనాథ్, శోభన్‌బాబు బుక్ అయ్యారు. అయినా మీరు ఆ పాత్రలకు కూడా చిన్నగానే కనిపిస్తారు. కాబట్టి మీరు కొంతకాలం వెయిట్ చేయాలి. అయితే ఈ లోపల టైం వేస్ట్ చేసుకోవద్దు. సినీ నటుడికి నాటకానుభవం చాలా ముఖ్యం. కాబట్టి ఓ రెండేళ్ళ పాటు నాటకాలు ఆడండి. అప్పటికి అనుభవం వస్తుంది... పర్సనాలిటీ పెరుగుతుంది" అంటూ గొప్ప సలహా ఇచ్చారు రామారావుగారు.

ఆ తరువాత ఆనంద్‌బాబు గారిని కలిసాను. ఆయన ముందుగా నన్ను కె.బి.తిలక్ (ప్రముఖ దర్శకుడు, నిర్మాత) గారికి పరిచయం చేసారు. కె.బి.తిలక్‌గారు ఎల్.వి.ప్రసాద్ గారికి సొంత మేనల్లుడు. అంటే.... ఆనంద్, రమేష్ ప్రసాద్‌లకు(ప్రసాద్ ఐమాక్స్, ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్స్ అధినేతలు) స్వయాన బావ. ఆయన అప్పుడే 'అత్తా ఒకింటి కోడలే' సినిమాను పూర్తిచేసి రిలీజ్‌కు ప్రింట్లు పంపించే హడావిడిలో ఉన్నారు. ఇంకో సినిమా ప్రారంభంలో కనిపించమని చెప్పారు. తరువాత ఆనంద్‌బాబు నన్ను వాళ్ళ నాన్నగారూ, ప్రముఖ దర్శక నిర్మాత అయిన ఎల్.వి.ప్రసాద్‌గారికి పరిచయం చేసారు. ఆయన నన్ను చూడగానే "మీలో మంచి లుక్ ఉన్నది, కానీ నువ్వు చాలా యంగ్‌గా ఉన్నావు. సంవత్సరం తరువాత నీ ఫేస్, బాడీ బాగా మౌల్డ్ అవుతాయి. నేను సంవత్సరం తరువాత 'కొడుకులు కోడళ్ళు' అనే సినిమా ప్లాన్ చేస్తున్నాను... తప్పకుండా ఛాన్స్ ఇస్తాను... అప్పుడు కలువు. ఈ లోపల నువ్వు నాటకాల్లో నటించి అనుభవం సంపాదించుకుంటే మంచిది" అన్నారు.

రామారావుగారూ, ఎల్.వి.ప్రసాద్‌గారు... ఇద్దరూ నాటకాల్లో నటించటం అవసరమని చెప్పడంతో అప్పుడు ఆలోచనలో పడి, సరే! నాటకం వేయాలి కానీ ఎలా? ఆ రంగంలో నాకు పరిచయస్తులు ఎవరూ లేరు? ఎలా ప్రొసీడ్ అవ్వాలి అనుకుంటుండగా తెనాలికి చెందిన కొడాలి గోపాలరావుగారు అనే నాటక రచయిత తారసపడ్డారు. ఆయన 'చేసిన పాపం కాశీకి వెళ్ళినా!?" అనే నాటకం రాసారు. ఆ నాటకాన్ని మద్రాస్‌లో సినీ ప్రముఖుల సమక్షంలో ప్రదర్శించాలనే ఆలోచనలో



**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Krishna+Cine+Jeevita+Charitra**

* * *